# వినోదం విషాదంగా మారకుండా వేడుకలు జరుపుకోవాలి

- నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు
- లక్షెట్టిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ అల్లం నరేందర్
- లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండల ప్రజలకు లక్షెట్టిపేట, సి ఐ అల్లం నరేందర్ గారి సూచనలు




(జనసముద్రం న్యూస్)డిసెంబర్ 31.: రాత్రి తాగి బైకు నడపడం ,బైకులపై త్రిబుల్ రైడింగ్ చేస్తూ, కేరింతలు కొడుతూ ,బైకులను స్నేక్ డ్రైవింగ్ చెస్తూ,తోటి వారికీ ఇబ్బంది కలిగిస్తూ , అశాంతి వాతావరణం కలిగించాలని చూస్తే వారిని గుర్తించి, వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

అదేవిధంగా రాత్రి 12 గంటల తరువాత రోడ్ల పై కేకులు కట్ చేసినా, (డి జె)లు పెట్టి డాన్సులు చేసినా, మద్యం సీసాలతో బహిరంగంగా తాగుతూ కనిపించిన వారిపై వెంటనే చర్యతీసుకోబడును.

నూతన సంవత్సరం సందర్భంగ అతి ఉత్సాహం చూపిస్తూ, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తూ ప్రభుత్వ ఆస్తులను కానీ, ప్రజల ఆస్తులని కానీ, ధ్వంసం చేస్తే వారిపై కేసులు మరియు నష్టపరిహారం పై చర్యలుంటాయి

నూతన సంత్సర శుభాకాంక్షలు చెప్పే క్రమములో అసభ్య సందేశాలు, అసభ్య ఫోటో లు పంపించిన,అసబ్య ఆడియోలు పంపిస్తే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకొనబడును

ఈ నూతన సంత్సర వేడుకలు ప్రశాంత వాతావరణములో జరుపుకొనుటకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు లు వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించబడును.

ఈ నూతన సంత్సర వేడుకలలో భాగంగా తల్లి దండ్రులకు విజ్ఞప్తి ఏమనగా మీమీ పిల్లలతో యుక్తముగా కుటుంబ సమేతముగా ,మి మి ఇళ్లలోనే వేడుక జరుపుకోవాలి. క్షణికా ఆవేశంలో తాత్కాలిగా ఆనందం కోసం చేసిన చర్యల వలన ప్రమాదము జరిగినా అది మీ కుటుంబం లో తీరని నష్టం, పిల్లల భవిష్యత్తు నాశనం కావడం జరుగుతుంది.

కొత్త సవత్సరంల పేరుతో అపరిచిత వ్యక్తులు పెట్టె లింకులను ఎట్టి పరిస్థితుల్లో ఎవరు ఓపెన్ చేయకూడదు. అలా ఓపెన్ చేస్తే మీ యొక్క ఫోన్ హాక్ అయి సైబర్ ఫ్రాడ్ జరిగే అవకాశాలు ఉన్నాయి. ప్రతి ఒక్కరు జాగ్రత్తపదండి.

లికావున మీ కుటుంబములో మీ పిల్లల కు మంచి భవిష్యత్తు కొసం మీ కుటుంబ అభివృద్ధి కి ఉపయోగపడేలా, కొత్త ఆలోచనలతో, మంచి నిర్ణయాలతో మీ ఇల్లు, మీ గ్రామము లలోని, పట్టణం లోని ప్రతి కుటుంబం ఈ నూతన సంత్సరములోనికి అడుగుపెట్టాలని ఆకాంక్షిస్తూ న్నాం.

లక్షెట్టిపేట పోలీస్ సర్కిల్ పరిధిలోని లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలులి

# ఘనంగా ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- విద్యార్థి పోరాటాల వేగు చుక్క ఎస్ఎఫ్ఐ...
- మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం...
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర సైదా నాయక్..



దామరచర్ల మండలం.డిసెంబర్ 31.
(జనసముద్రం న్యూస్):
విద్యార్థి పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర సైదా నాయక్ అన్నారు,మండల పరిధిలోని బొత్తలపాలెం ఆదర్శ పాఠశాల నందు ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్న నాయక్ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర సైదా నాయక్హాజరై స్వాతంత్రం,ప్రజాస్వామ్యం,సోషలిజం అనే నినాదంతో ఉన్న జెండాను ఆవిష్కరించారు,

అనంతరం మాట్లాడుతూ 1970 డిసెంబర్ 30వ తేదీన కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రం ప్రాంతంలో అధ్యయనం,పోరాటం అను నినాదంతో స్వాతంత్రం,ప్రజాస్వామ్యం,సోషలిజం అనే లక్ష్యాలతో మొదటగా 11 మంది సభ్యులతో ఏర్పడి 55 సంవత్సరాలు గడుస్తుందనీ అప్పటి నుండి విద్యార్థుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం ఎస్ఎఫ్ఐ చేస్తుందన్నారు,ఈ పోరాటంలో చాలా మంది విద్యార్థి నాయకులని కోల్పోయినప్పటికీ నిర్బంధాలు ఎదుర్కొంటూ ప్రభుత్వాలు దాడులు చేస్తున్నప్పటికీ నాయకుల మీద కేసులు పెడుతున్నప్పటికి మతోన్మాద దాడులను తిప్పి కొడుతూ శాస్త్రియ విద్యా విధానం కోసం అనునిత్యం పోరాడుతూ ఎక్కడ కూడా వెనక్కి తగ్గకుండా నిత్యం విద్యార్థుల పక్షాన ఉంటూ అనేక రూపాల్లో పోరాటాలు చేశారని భవిష్యత్తులో విద్యారంగం కోసం పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు,మా దేహాలు ముక్కలైన కానీ ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం అనే నినాదంతో ఎస్ఎఫ్ఐ ముందుకు పోతుందని అన్నారు,

విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ సమరశీల పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందని నాటి నుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఈ భారత దేశంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు సాగుతున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని దేశంలో ఉన్నటువంటి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు,ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపరిష్కరించడంలోవిఫలమైందన్నారు,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయినప్పటికీ కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అని ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 15 శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడాలని విద్యారంగ సమస్యలను బాగుచేయలని డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నరసింహ,నాగరాజు,అజయ్,జగన్,రవీందర్,విష్ణు, వాసు,చరణ్,రాజేష్,అంజలి,లల్లి,కావేరి,చందన, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి:ఎస్సై మధుబాబు



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రంన్యూస్, సోమవారం, డిసెంబర్ 30: నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ప్రశాంతంగా జరుపుకోవాలని బోనకల్ ఎస్సై మధుబాబు కోరారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని ర్యాష్ బైక్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ చేయడం, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించడం, రాకపోకలకు అంతరాయం కలిగించడం, డీజే స్పీకర్లు పెట్టి ప్రజలను ఇబ్బంది పెట్టడం, రోడ్లపై మద్యం సేవిస్తూ తిరగడం, మాదక ద్రవ్యాలు (డ్రగ్స్), గంజాయి సేవించడం వంటి అసాంఘిక పనులకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ఇలాంటి వాటిని అరికట్టడానికి తమ సిబ్బందిని అన్ని ప్రదేశాల్లో నిఘా ఉంచి పర్యవేక్షిస్తామని, ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తించేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వివెల్లడించారు. బొనకల్ మండల ప్రజలకు, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# బీబీనగర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా రాజ్యాంగ ప్రచార ఉద్యమం



యాదాద్రి భువనగిరి జిల్లా
డిసెంబర్.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగానికి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 26 నవంబర్ 2024 నుండి 26 జనవరి 2025 వరకు భారత రాజ్యాంగ ప్రచార ఉద్యమ కార్యక్రమాన్ని ఆర్టికల్స్ అధికరణలు ప్రాథమిక హక్కులు ప్రతి భారత పౌరుడు తెలుసుకోవాలి.రాజ్యాంగ అధికరణలు అవగాహన కలిగి ఉండాలి అనే ఉద్దేశంతో ఈ యొక్క ప్రచార ఉద్యమం కార్యక్రమం పీపుల్స్ మానిటరింగ్ కమిటీ భువనగిరి వారి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జి సెంటర్ కలిసి ఈ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు.బీబీనగర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ప్రచార ఉద్యమంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్వర్పంగ శివలింగం,భాస్కర్ నాయక్,కట్ట ప్రభాకర్,అస్గర్ అలీ,గంటల అశోక్,లోకదాసు ఉప్పలయ్య,కట్ట రాజేందర్, బీరం సతీష్,బీరం సందీప్,బీరం సాయి,జక్కి నాగేష్, మునుకుంట్ల సత్తి,పొట్ట నరేష్,మనీ,విజయ్,సిల్వర్ అంజి తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పది




జనసముద్రం న్యూస్ జైపూర్:
సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పదని నవ సమాజ నిర్మాణంలో కూడా ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని జైపూర్ మండలవిద్యాధికారి బోనగిరి శ్రీనివాస్ అన్నారు సోమవారం రోజున జైపూర్ మండలంలోని టేకుమట్ల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న పీటర్సన్ జయశ్రీ పదవి విరమణ కార్యక్రమం లో మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమైనదని పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులకు సుఖ సంతోషాలతో జీవించాలన్నారు ఈ పదవి విరమణ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఉమారాణి తోటి ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు

# చొప్పదండి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన కరీంనగర్ సీపి అభిషేక్ మొహంతి, ఐపీఎస్ కమీషనర్ తో పాటు తనిఖీలో పాల్గొన్న ట్రైనీ ఐ.పి.ఎస్. యాదవ్ వసుంధర ఫౌరెబి




చొప్పదండి(జనసముద్రం న్యూస్):
కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చొప్పదండి పోలీస్ స్టేషన్ ను సోమవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసులవివరాలుసిసిటిఎన్ఎస్లోపొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ. ఎస్సై అనూష ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రానికి పుస్తకాలు బహూకరించిన అతహర్



యాదాద్రి భువనగిరి జిల్లా
డిసెంబర్.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్ర నిర్వాహుకులు శివ లింగం,భాస్కర్ నాయక్ ల కోరిక మేరకు భువనగిరి ముస్లిం జేఏసీ తరపున తెలుగులో అనువాదించిన దివ్య ఖురాన్ మరియు భారతదేశ మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేఖ్ జీవిత చరిత్ర పుస్తకాలను అతహర్ అందచేశారు.ఈ సందర్భంగా అతహర్ మాట్లాడుతూ పుస్తకాల వలన జ్ఞానం లభిస్తుందని వాటిని ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు.